# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES






హస్తానికి లక్ష్మయ్య రాంరాం

# బీసీలకు అన్యాయంపై పొన్నాల ఆవేదన

## కాంగ్రెస్‌లో బీసీలకు గుర్తింపు లేదని ఏఐసీసీ అధ్యక్షుడికి రెండు పేజీల లేఖ

- ఆ పార్టీతో నాలుగు దశాబ్దాల బంధానికి తెగదెంపులు
- భూములు, విల్లాలు ఇచ్చే వారికే టికెట్లు అంటూ మండిపాటు
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో కలవరం

కాంగ్రెస్ పార్టీలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్లు కీలక శాఖలకు మంత్రిగా.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలి పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన పొన్నాల.. ఆ పార్టీకి 'చెయ్యి'చ్చారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రెండు పేజీల లేఖ రాసి, హస్తం పార్టీతో ఉన్న సుమారు నాలుగు దశాబ్దాల బంధానికి శుక్రవారం తెగదెంపులు చేసుకున్నారు. 'సీనియర్లకు గౌరవం లేదు.. కనీసం మాట్లాడేందుకు కూడా అవకాశం లేదు.. సునిల్ కనుగోలుతో దొంగసర్వేలు చేయించి భూములు, విల్లాలు, కోట్లు ముట్టజెప్పే వారికే టికెట్లు ఇస్తున్న తీరు ఎంతో ఆవేదన కలిగించింది.. అందుకే కాంగ్రెస్‌ను వీడుతున్నా' అని ప్రకటించారు. ఈ పరిణామంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక్కసారిగా అయోమయం నెలకొనగా, ఆ పార్టీలో బీసీలకు గుర్తింపు లేదన్న విషయం మరోమారు బయటపడిందని 'హస్తం' నేతలే పేర్కొంటున్నారు.

- వరంగల్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

IV



సీఎం సభకోసం కొనసాగుతున్న ఏర్పాట్లు

# గులాబీ బాస్ రాక కోసం..

## సీఎం కేసీఆర్ సభకు చకచకా ఏర్పాట్లు

- 16న జనగామకు ముఖ్యమంత్రి
- ఉమ్మడి జిల్లాలో తొలి ప్రచార సభ ఇదే..
- ఇక్కడినుంచే క్యాంపెయిన్‌కు శ్రీకారం
- సిద్ధమవుతున్న సభా వేదిక, ప్రాంగణం
- పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా

మధ్య పేజీలో

బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రాక కోసం జనగామ ముస్తాబవుతున్నది. ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి దమ్మున్న పార్టీ నేతగా మరోసారి నిరూపించుకున్న ఆయన.. ఉరిమే ఉత్సాహంతో ఎన్నికల సమరాంగణంలో అడుగుపెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో జనగామలో ఈ నెల 16న నిర్వహించబోతున్న 'ప్రజా ఆశీర్వాద సభ' ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొలి ప్రచార సభ కానున్నది. ఇక్కడి నుంచి ఎన్నికల క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టనున్న క్రమంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతుండగా, శుక్రవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.

- జనగామ, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)

# పేదల గుండెల్లో బీఆర్ఎస్ సుస్థిరం

- ప్రతి ఇంటికీ అందుతున్న సంక్షేమం..
- తొమ్మిదేళ్లలో ఊహించని అభివృద్ధి
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

8లో



కురవి: మంత్రి సత్యవతిరాథోడ్ సోదరుడు, గుండ్రాతిమడుగు మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్‌నాయక్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



బతుకమ్మ పండుగ కోసం పూలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

# పూల జాతరకు వేళాయె..

- మధ్య పేజీలో

- నేడు ఎంగిలిపూలతో మొదలు
- అంబరాన్నంటనున్న బతుకమ్మ ఉత్సవాలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లు పూదోటలు
- సంబరాల్లో పల్లెపడుచులు

# సీజ్ చేసిన నగదుకు భద్రత కల్పించాలి

- ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేయాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- తనిఖీలను ముమ్మరం చేయాలి
- కలెక్టర్ శశాంక

2లో



మరిపెడ : ఆర్అండ్‌బీ గెస్ట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక